బీఆర్ఎస్ కార్యకర్తలకు అండగా ఉంటాం

జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు

జహీరాబాద్, జనవరి27: బీఆర్ఎస్ కార్యకర్తలకు అండగా ఉంటామని జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు తెలిపారు. శనివారం జహీరాబాద్ పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బీఆర్ఎస్ కార్యకర్తల కుటుంబాలకు బీమా చెక్కును అందజేశారు. కోహీర్ మండలంలోని సజ్జాపూర్ గ్రామానికి చెందిన పెద్ద దొడ్డి పాండురంగారెడ్డి ఇటీవల ప్రమాదవశాత్తు చనిపోయారు. గ్రామ నాయకులు ఎమ్మెల్యే మాణిక్‌రావు దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించిన ఎమ్మెల్యే మాణిక్‌రావు ఎఫ్ఐఆర్ కాపీలు, పోస్టుమార్టం రిపోర్టులను బీఆర్ఎస్ పార్టీ ఆఫీసులో ఇన్సూరెన్స్ విభాగానికి అందజేశారు.

మృతుడి భార్య శేకమ్మకు రూ. 2లక్షల చెక్కును ఎమ్మెల్యే మాణిక్‌రావు అందజేశారు. కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ ఉమాకాంత్ పాటిల్, బీఆర్ఎస్ జహీరాబాద్ మండల అధ్యక్షుడు తట్టు నారాయణ, పీఏసీఎస్ చైర్మన్ మచ్చేందర్, నాయకులు బండి మోహన్, శివప్ప, విజయ్ ఉన్నారు.

జహీరాబాద్‌లోని క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి బీమా చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

చట్టాలపై విద్యార్థులకు అవగాహన

అందోల్, జనవరి 27: ప్రతి విద్యార్థికీ చట్టాలపై అవగాహన ఉండాలని జోగిపేట కోర్టు జడ్జి ధనలక్ష్మి అన్నారు. శనివారం మండలంలోని డాకూర్ ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేసిన అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు.

విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూ చించారు. విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగాహన ఉండాలని, సమాజంలో మార్పునకు విద్యార్థులు కృషి చేయాలన్నారు. బాల్య వివాహాలు, పోక్సో చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని, ఎలాంటి పరిస్థితుల్లోనూ ధైర్యంగా ఎదుర్కోవడం అలవాటు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

అందోల్: డాకూర్‌లో మాట్లాడుతున్న జడ్జి ధనలక్ష్మి

కార్పొరేట్ విధానాలను వ్యతిరేకించాలి

సదాశివపేట, జనవరి 27: కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్పొరేట్ విధానాలను వ్యతిరేకించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్ అన్నారు. శనివారం కేంద్రప్రభుత్వానికి వ్యతిరేకంగా ఫిబ్రవరి 16న నిర్వహించే సమ్మె కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తూ పెట్టుబడిదారుల సంక్షేమం కోసం పని చేస్తుందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఫిబ్రవరి 16న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరా రు. డ్రైవర్లందరికీ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు.

కార్యక్రమంలో ప్రైవేట్ పాఠశాలలు, కళాశాల బస్సు డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షుడు శ్రీనివాస్, కార్యదర్శి నర్సింహులు, నాయకులు జగన్మోహన్‌చారి, శ్రీనివాస్, రాజు, మహేందర్, పాపయ్య, శేఖర్, అశోక్, రాజన్న, భాస్కర్, కుమార్ పాల్గొన్నారు.

గవర్నర్‌ను కలిసిన టీనా సభ్యులు

రామచంద్రాపురం, జనవరి 27: గవర్నర్ తమిళిసై సౌందరరాజన్‌ను తెల్లాపూర్ నైబర్‌హుడ్ అసోసియేషన్ సభ్యులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. తెల్లాపూర్ నైబర్‌హుడ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలను అధ్యక్షుడు ఈశ్వరిగారి రమణ గవర్నర్‌కు వివరించారు. ఫిబ్రవరి 4న తెల్లాపూర్‌లో టీనా ఆధ్వర్యంలో నిర్వహించనున్న స్పోర్ట్స్ కార్నివల్ ఈవెంట్‌కు ముఖ్యఅతిథిగా హాజరుకావాలని టీనాసభ్యులు గవర్నర్‌ను కోరడంతో ఆమె సానుకూలంగా స్పందించారని అధ్యక్షుడు రమణ తెలిపారు.

గవర్నర్ తమిళిసైని స్పోర్ట్స్ కార్నివల్ ఈవెంట్‌కు ఆహ్వానిస్తున్న టీనా అధ్యక్షుడు రమణ

భరోసా కేంద్రాన్ని తనిఖీ చేసిన జడ్జి

సంగారెడ్డి, జనవరి 27: జిల్లా కేంద్రంలోని భరోసా కేంద్రాన్ని ప్రధాన న్యాయమూర్తి ప్రభాకర్‌రావు తనిఖీ చేశారు. శనివారం ఎస్పీ చెన్నూరి రూపేశ్, అదనపు ప్రథమశ్రేణి న్యాయమూర్తి సుదర్శన్‌లతో కలిసి భరోసా కేంద్రంలో కల్పిస్తున్న వసతులపై నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. భరోసా కేంద్రం నిర్మాణం, వసతులు బాగున్నాయని పోలీసులను అభినందించారు. బాధితులు ఎవరైనా కేంద్రంలో ఎలాంటి ఒత్తిడికి గురికారదని, కేంద్రాన్ని పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. న్యాయమూర్తి వెంటా డీఎస్పీ, డీసీఆర్బీ ఇన్‌స్పెక్టర్, పట్టణ ఇన్‌స్పెక్టర్, భరోసా కేంద్రం ఎస్సై, సిబ్బందితోపాటు న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి హన్మంతరావు, డీఆర్వో మెంచు నగేశ్, తహసీల్దార్ ఉన్నారు.



సందర్శన రిజిస్టర్‌లో నమోదు చేస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రభాకర్‌రావు

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

రామచంద్రాపురం, జనవరి 27: ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయమని భారతీనగర్ డివిజన్ కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి అన్నారు. శనివారం డివిజన్‌లోని ఓల్డ్ ఎంఐజీలో అధికారులతో కలిసి ఆమె బస్తీదర్శన్ నిర్వహించారు. కాలనీలో ఉన్న సమస్యలను కాలనీవాసులు కార్పొరేటర్ దృష్టికి తీసుకొచ్చారు. ఆమె వెంటనే స్పంది స్తూ అధికారులకు సమస్యల పరిష్కారంపై పలు సూచనలు చేశారు. డివిజన్ అభివృద్ధే లక్ష్యంగా ముందుకెళ్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఓల్డ్ ఎంఐజీలోని సమస్యలపై అధికారులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి

ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి

అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవంలో కలెక్టర్ వల్లూరు క్రాంతి

సంగారెడ్డి కలెక్టరేట్, జనవరి 27 : దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగితే విజయం తథ్యమని కలెక్టర్ వల్లూరు క్రాంతి పేర్కొన్నారు. జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం కలెక్టరేట్‌లో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని, లూయిస్ బ్రెయిలీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అంగవైకల్యం శరీరానికే కానీ, మనస్సుకు కాదని, ధృడసంకల్పంతో ఆశయాన్ని నిర్ణయించుకొని అడుగులు వేస్తే కచ్చితంగా అనుకున్నది సాధిస్తారని భరోసా కల్పించారు. తన ఐఏఎస్ బ్యాచ్‌కు అధికారి అజయ్ అరోరా విజయాన్ని కలెక్టర్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆయన పూర్తి అంధుడైనప్పటికీ పట్టుదల ఆత్మవిశ్వాసంతో విజయాన్ని సాధించారని, రాజస్థాన్ క్యాడర్‌లో ఐఏఎస్ అధికారిగా విధులు నిర్వర్తిస్తున్నారని తెలిపారు. ఆయన లాంటి వారు అందరికీ స్ఫూర్తిప్రదాతలన్నారు. న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, జడ్జి హన్మంతరావు మాట్లాడుతూ దివ్యాంగులు తమలో ఉన్న వైకల్యం గురించి ఆలోచించకుండా తమలో ఉన్న నైపుణ్యాలను, ప్రావీణ్యతను వెలికితీయాలన్నారు. అనంతరం వివిధ రంగాల్లో సామాజిక సేవలందించిన దివ్యాంగులను కలెక్టర్, డీఎస్ఎల్ఏ కార్యదర్శి ప్రశంసా పత్రాలను బహూకరించారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. అర్హులైన దివ్యాంగులకు బ్యాటరీ వీల్ చైర్స్, 4జీ స్మార్ట్ ఫోన్లు, రిట్రోఫిట్టెడ్ మోటరైజ్డ్ వెహికిల్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి, డీడబ్ల్యూహో సంధ్యారాణి, డీఆర్డీవో శ్రీనివాసరావు, డీఎం అండ్ హెచ్‌వో డాక్టర్ గాయత్రీదేవి, జడ్పీ సీఈవో ఎల్లయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, దివ్యాంగులు పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న కలెక్టర్ వల్లూరు క్రాంతి

కలెక్టర్‌కు ఫొటోఫ్రేమ్ బహూకరణ

సిర్గాపూర్, జనవరి 27: మండలంలోని కడ్పల్ గ్రామానికి చెందిన మూగ చిత్ర కళాకారుడు గూడూరి ఆగమప్ప కలెక్టరేట్‌లో శనివారం నిర్వహించిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవంలో పాల్గొని కలెక్టర్‌కు ముఖచిత్రం ఫొటోఫ్రేమ్‌ను బహూకరించాడు. పెన్సిల్‌తో వేసిన చిత్రాన్ని చూసిన కలెక్టర్ మూగ కళాకారుడి ప్రతిభను అభినందించారు.

దివ్యాంగులకు మోటర్ వెహికిల్స్ అందజేస్తున్న కలెక్టర్ వల్లూరు క్రాంతి

సిర్గాపూర్ : పెన్సిల్ ఆర్ట్ ఫొటోఫ్రేమ్‌ను ఆర్టిస్ట్ నుంచి స్వీకరిస్తున్న కలెక్టర్ క్రాంతి

ఇన్‌స్పెక్టర్ల బదిలీ

సంగారెడ్డి, జనవరి 27: సంగారెడ్డి జిల్లాలో 11మంది ఇన్‌స్పెక్టర్లను బదిలీ చేస్తూ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ జనరల్ ఉత్తర్వులు జారీ చేశారు. శనివారం మధ్యాహ్నం జిల్లాలోని రాచకొండ కమిషనరేట్ పరిధిలోని ఇన్‌స్పెక్టర్లను బదిలీ చేశారు. బదిలీ అయిన అధికారులు తమకు కేటాయించిన కేంద్రా ల్లో రిపోర్టు చేయాలని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. రామకృష్ణారెడ్డిని డీటీసీ నుంచి పటాన్‌చెరు ట్రాఫిక్‌కు, సద నాగరాజును సంగారెడ్డి రూరల్ నుంచి అమీన్‌పూర్‌కు, శ్రీనివాసులు రెడ్డిని అమీన్‌పూర్ నుంచి డీసీఆర్బీకి, సాయి వెంకటకిశోర్‌ను డీసీఆర్‌బీ నుంచి ఐజీపీ మల్టీజోన్-2కు, బైరి రాజును జహీరాబాద్ టౌన్ నుంచి ఐజీపీ మల్టీజోన్-2కు, సుధీర్ రెడ్డిని సంగారెడ్డి రూరల్ నుంచి ఐజీపీ మల్టీజోన్-2కు బదిలీ చేశారు. భాస్కర్‌ను పీసీఆర్ నుంచి డీఎస్బీ-1కు, శివలింగాన్ని డీఎస్బీ-1 నుంచి సీసీఎస్-1కు, రవి ని సీసీఎస్-1నుంచి జహీరాబాద్ టౌన్‌కు, అశోక్‌ను ఐజీపీ మల్టీజోన్-2నుంచి సంగారెడ్డి రూరల్ ఇన్‌స్పెక్టర్లుగా బదిలీ చేశారు. బదిలీ అయిన ఇన్‌స్పెక్టర్లు బదిలీ స్థానాల్లో రిపోర్టు చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభం

అందోల్, జనవరి 27: అందోల్-జోగిపేట మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల ను అభివృద్ధి చేస్తామని మున్సిపల్ చైర్మన్ మల్లయ్య అన్నారు. శనివారం మున్సిపల్ చైర్మన్ అధ్యక్షతన మున్సిపల్ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ మున్సిపల్ అభివృద్ధికి ప్రభుత్వం విడుదల చేస్తున్న నిధులను వార్డుల్లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు వినియోగిస్తున్నామన్నారు. మున్సిపల్ అభివృద్ధి కోసం రూ. 11లక్షలతో 17పనులను ప్రవేశపెట్టగా సభ్య లు ఏకగ్రీవంగా ఆమోదించారని పేర్కొన్నా రు. మున్సిపల్ కార్యాలయం భవనం కోసం స్థలా న్ని కేటాయించిన మంత్రి దామోదర రాజనర్సింహకు మున్సిపల్ పాలకవర్గం సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం లో కమిషనర్ తిరుపతి, వైస్‌చైర్మన్ ప్రవీణ్, కౌన్సిలర్లు సురేందర్‌గౌడ్, సత్యనారాయణ, రంగ సురేశ్, నాగరాజు, సుమిత్రాసత్యం, దుర్గేశ్, చందర్ నాయక్, హరికృష్ణ గౌడ్, కోఆప్షన్ సభ్యులు శ్రీకాంత్, ఫైజల్ పాల్గొన్నారు.

అక్రమ మైనింగ్‌పై నిఘా

- మంత్రి దామోదర ఆదేశాలతో టాస్క్‌ఫోర్స్
- క్షేత్రస్థాయి సందర్శనలో మండలకమిటీ
- వివరాలు వెల్లడించిన ఆర్డీవో రవీంద్రారెడ్డి

సంగారెడ్డి, జనవరి 27: సంగారెడ్డి, పటాన్‌చెరు నియోజకవర్గాల్లో కొనసాగుతున్న అక్రమ మైనింగ్‌పై పటిష్టమైన నిఘాకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ఆర్డీవో రవీంద్రారెడ్డి తెలిపారు. అక్రమ మైనింగ్, చెరువుల కబ్జాలతో పాటు భూకబ్జాలకు పాల్పడుతున్న వారిపై ప్రభుత్వం ఆగ్రహంతో ఉన్నదని, వాటి పరిరక్షణకు టాస్క్‌ఫోర్స్ కమిటీ ఏర్పాటు చేశామన్నారు. శనివారం పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. టాస్క్‌ఫోర్స్ కమిటీని వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశాలతో ఏర్పాటు చేశామన్నారు. ఈ కమిటీలో రెవెన్యూ, పోలీసు, ఇరిగేషన్, కాలుష్యనియంత్రణ బోర్డు అధికారులు ఉంటారని చెప్పారు. క్షేత్రస్థాయిలో ప్రభుత్వ ఆస్తి న్‌మెంట్, లావణి పట్టా భూములు, చెరువుల శిఖం భూములపై మండలస్థాయిలో అధికారులు సందర్శించి సమగ్ర నివేదికలు అందజేస్తారన్నారు. ముఖ్యంగా అక్రమ మైనింగ్, భూకబ్జాలపై ఇటీవల సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంపై మంత్రి దృష్టికి వెళ్లడంతో టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేశామన్నారు. రెండు నియోజకవర్గాల్లో ఎన్ని మైనింగ్‌లు ఉన్నాయి, ఎంత భూమిని కేటాయించారు. ఎంత వరకు అక్రమణకు గురైన వివరాలపై టాస్క్‌ఫోర్స్ కమిటీ నివేదికలు పదిరోజుల్లో కలెక్టర్‌కు అందజేస్తామన్నారు. పటాన్‌చెరు నియోజకవర్గంలోని లక్డారం, జిన్నారం ప్రాంతాల్లో అధికంగా క్వారీలు ఉన్నాయని, వాటిపై ప్రత్యేక నిఘాకు కమిటీ ఏర్పాటు చేశామన్నారు. మీడియా సమావేశంలో ఇరిగేషన్ శాఖ ఈఈ మధుసూదన్‌రెడ్డి, పటాన్‌చెరు డీఎస్పీ పురుషోత్తంరెడ్డి, ఇరిగేషన్, కాలుష్య నియంత్రణ బోర్డు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీఓ రవీంద్రారెడ్డి

గద్దర్ విగ్రహావిష్కరణ ఏర్పాటుపై రగడ

రామచంద్రాపురం, జనవరి 27: తెల్లాపూర్‌లో ప్రజా యుద్ధనౌక గద్దర్ విగ్రహం, స్మృతివనం ఏర్పాటు చేసేందుకు కార్మిక నాయకులు కొల్లూరి సత్తయ్య, కౌన్సిలర్ భరత్‌కుమార్, గ్రామస్తుల ఆధ్వర్యంలో ఏర్పాట్లు జరుగుతున్నాయి. వారు ఏర్పాటు చేసే స్థలం హెచ్ ఎండీఏ పరిధిలోకి రావడంతో అధికారులు అభ్యంతరం వ్యక్తం చేశారు.

హెచ్ఎండీఏ అధికారుల సూచనల మేరకు పోలీసులు గద్దర్ విగ్రహ ఏర్పాటు పనులను అడ్డుకున్నారు. ప్రస్తుతం ఎక్కడైతే స్మృతివనం ఏర్పాటు చేయాలని అనుకుంటున్నారో ఆ ప్రాంతంలో ఎన్నికలకు ముందు గ్రామస్తులం దరూ కలిసి గద్దర్ సంస్మరణ సభ నిర్వహించారు. ఆ సభ కు అప్పటి సీఎల్పీ నాయకుడు, ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే తెల్లాపూర్ గ్రామస్తుల కోరిక మేరకు గద్దర్ స్మృతివనం ఏర్పాటు చేయిస్తామని హామీనిచ్చి, ఇప్పుడు అడ్డుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 31న గద్దర్ విగ్రహావిష్కరణ ఉండగా ఇప్పు డు అధికారులు అడ్డుకోవడంతో కౌన్సిలర్ భరత్ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. గద్దర్ విగ్రహావిష్కరణను అధికారులు అడ్డుకోవద్దని విజ్ఞప్తి చేస్తున్నారు. ఇదిలావుంటే సామాజికవేత్త గాదె ఇన్నయ్య, సీనియర్ జర్నలిస్ట్ పాశంయాదగిరి కౌన్సిలర్ భరత్‌కు సంఘీభావం తెలిపారు.

ఆమరణ దీక్ష చేస్తున్న కౌన్సిలర్ భరత్‌కుమార్

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి
- కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ

మనూరు, జనవరి 27: గ్రామాల్లో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. శనివారం మనూరు ఐకేపీ కార్యాలయంలో పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల అమలుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. పార్టీలకతీతంగా ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీడీవో షాజీలొద్దీన్, డిప్యూటీ తహసీల్దార్ మాగ్నీ, ఎంపీపీ కొంగరి జయశ్రీమోహన్‌రెడ్డి, నాయకులు బోజిరెడ్డి, దిగంబర్‌రెడ్డి, బిరాదర్ దత్తు, జగదీశ్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

మహిళ సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

కంగ్టి, జనవరి 27: మహిళా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు. శనివారం మహిళా సంఘాలకు చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ విష్ణుసాగర్, డిప్యూటీ తహసీల్దార్ జూబేర్, మాజీ ఎంపీపీలు పండరినాథ్‌రావు నాయక్, షాదుల్, దామ నాగన్న ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

సిర్గాపూర్‌లో 51చెక్కులు పంపిణీ

సిర్గాపూర్: మండలకేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన సమావేశంలో నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి 51 మంది లబ్ధిదారులను కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఉమాశంకర్, సర్పంచ్ స్వప్న, ఎంపీటీసీ పీరప్ప, నాయకులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే లక్ష్యం

నాగల్‌గిద్ద, జనవరి 27: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని రైతువేదికలో 42మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ రాజూరాథోడ్, నాయకులు బోజిరెడ్డి, శ్రీకాంత్, మాణిక్‌రావు, అంజురెడ్డి, సంజూపాటిల్, పండరీయాదవ్, మైత్రి పండరి, ఎంపీడీవో పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా సంక్షేమ ఫలాలు

నారాయణఖేడ్/ నిజాంపేట్, జనవరి 27: పార్టీలకతీతంగా ప్రభుత్వం సంక్షేమ ఫలాలను అందజేస్తుందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. శనివారం నారాయణఖేడ్‌లోని ఎమ్మెల్యే నివాసంలో మండలంలోని 11మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి షాదీముబారక్ చెక్కులను అందజేశారు. అలాగే నిజాంపేట్ మండలంలోని 67 మంది లబ్ధిదారులకూ కల్యాణలక్ష్మి చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో దారం శంకర్, సర్పంచ్ జగదీశ్‌చారి, ఎంపీటీసీ లింగారెడ్డి, నాయకులు రమేశ్‌చౌహాన్, రాధాకిషన్, శంకర్‌గౌడ్ పాల్గొన్నారు.

నాగల్‌గిద్ద : కల్యాణలక్ష్మి చెక్కు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

మనూరు : లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

ప్రైవేటీకరణ విరమించుకోవాలి

కంది, జనవరి 27: ఆర్డినెన్స్ ఫ్యాక్టరీల ప్రైవేటీకరణను విరమించుకోవాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి సాయిలు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని ఎద్దుమైలారం ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో ఈనెల 23న జరిగిన యూనియన్ ఎన్నికల్లో సీఐటీయూ, ఏఐటీయూసీ, హెచ్ఎంఎస్‌కు అనుబంధంగా ఉన్న ఏఐడీఈఎఫ్ గెలుపొందడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సాయిలు మాట్లాడుతూ నిరంతరం కార్మికుల కోసం, కార్పొరేటీకరణకు వ్యతిరేకంగా పోరాడుతున్న ఏఐడీఈఎఫ్ యూనియన్‌కు కార్మికులు అండగా నిలిచి గెలిపించడం అభినందనీయమన్నారు. ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలను ప్రైవేటీకరణ చేయాలను కుంటున్న బీజేపీ ప్రభుత్వానికి ఈ గెలుపు చెంపపెట్టాన్నారు.

కారు బోల్తా : ఇద్దరికి గాయాలు

హత్నూర, జనవరి 27: కారు బోల్తాపడి ఇద్దరికి గాయాలైన ఘటన హత్నూర మండలం బోర్పట్ల సమీపంలో శనివారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. చౌటకూర్ మండలం ఏటిలింగంపల్లి గ్రామానికి చెందిన వనంపల్లి నరేశ్, రవీందర్ కారులో దౌల్తాబాద్ వైపు నుంచి సంగారెడ్డి వైపు వెళ్తుండగా అదుపుతప్పి కారు బోల్తాపడింది. ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం 108 వాహనంలో సంగారెడ్డి ప్రభుత్వ దవాఖానకు తరలించారు.

సదస్సు ప్రారంభం

హత్నూర, జనవరి 27 : హత్నూర కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో శనివారం వాయిస్ ఫర్‌గర్ల్స్ సదస్సును ప్రారంభించారు. ఈ సదస్సును పది రోజుల పాటు నిర్వహిస్తామని ప్రిన్సిపాల్ విజయలక్ష్మి తెలిపారు. సదస్సులో విద్యార్థినుల ఆరోగ్య సమస్యలు, సమాజంలో బాలికల హక్కులు, రక్షణ చర్యలు, సంస్కృతం, కట్టుబాట్లు తదితర అంశాలపై స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు తెలియజేస్తారని ప్రిన్సిపాల్ చెప్పారు.

అభివృద్ధి పనులు చేపడుతాం

జిన్నారం, జనవరి 27: మండలంలోని వివిధ గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపడుతామని ఎంపీపీ రవీందర్‌గౌడ్ తెలిపారు. మండలంలోని అండూరు, జిన్నారం, రాళ్లకత్వ, ఊట్ల, మంగంపేట గ్రామాలను ఎంపీపీ రవీందర్‌గౌడ్ పీఆర్ఏఈ మల్లేశ్‌తో కలిసి శనివారం పరిశీలించారు. సీఎం నిధులతో త్వరలో చేపట్టే అభివృద్ధి పనులకు సంబంధించిన స్థలాలను స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఎంపీపీ రవీందర్‌గౌడ్ మాట్లాడుతూ సీఎం నిధులతో గ్రామాల్లో సీసీ రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, ఇతర అభివృద్ధి పనులు చేపడుతామన్నారు. కార్యక్రమంలో శ్రీకాంత్‌రెడ్డి, వడ్డె కృష్ణ, ఎంపీటీసీ జానాబాయి, సత్యనారాయణ పాల్గొన్నారు.

లక్డారం క్రషర్ల తనిఖీ

పటాన్‌చెరు, జనవరి 27: పటాన్‌చెరు మండలం లక్డారంలో శనివారం ఆర్డీవో రవీందర్‌రెడ్డి, డీఎస్పీ పురుషోత్తంరెడ్డి, మైనింగ్‌శాఖ ఏడీ మధుకర్, ఇరిగేషన్ శాఖ ఈఈ మధుసూదన్‌లతో కూడిన కమి టీ క్రషర్లను పరిశీలించింది. అధికారుల బృందం క్రషర్లలో జరిగిన మైనింగ్ లోతు ను, వెడల్పును కొలిచింది. పలు క్రషర్లకు ఉన్న అనుమతులు, జరిగిన తవ్వకాలు, సర్వే నంబర్లను సేకరించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ లక్డారంలో ఏర్పాటైన క్రషర్లలో యాజమాన్యాలు అనేక నిబంధనలను ఉల్లంఘించారనే ఆరోపణలు, ఫిర్యాదులు వచ్చాయన్నారు. కొన్ని క్రషర్ల యాజమాన్యాలు చెరువులను ఆక్రమించడంపై ఫిర్యాదులు వచ్చాయన్నారు. చెరువు కట్టకు ప్రమాదం ఉన్న క్రషర్లను కూడా పరిశీలిస్తామన్నారు. పదిరోజులపాటు విచారణ జరుగుతుందన్నారు. అనంతరం ప్రభుత్వానికి నివేదిక ఇస్తామని చెప్పారు. కార్యక్రమంలో పీసీబీ ఏఈఈ ఇంద్ర అధికారులు పాల్గొన్నారు.

చర్యలు తీసుకోవాలి

బొల్లారం, జనవరి 27: కార్మిక చట్టాలు, హక్కులను కాలరాస్తున్న పరిశ్రమపై అధికారులు చర్యలు తీసుకోవాలని సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యుడు రాజయ్య డిమాండ్ చేశారు. శనివారం ఐడీఏబొల్లారం పారిశ్రామికవాడలోని మనక్సియా పరిశ్రమ యాజమాన్యం వ్యవహరిస్తున్న తీరును ఆయన తప్పుపట్టారు. ఐదేండ్ల క్రితం పరిశ్రమ యాజమాన్యం ప్రభుత్వం నుంచి అనుమతి తీసుకోకుండా, చట్టాలకు వ్యతిరేకంగా లాకౌట్ ప్రకటించిందన్నారు. ఓ పక్క కోర్టులో కేసు నడుస్తున్న, పరిశ్రమ యాజమాన్యం కార్మికులకు సెటిల్మెంట్ చేయకుండా నష్టపరిహారం చెల్లించకుండా యంత్రాలను తరలించడం దుర్మార్గమన్నారు. యాజమాన్యం కార్మికులకు న్యాయం చేయాలని, లేకపోతే ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

యువకుడి ఆత్మహత్య

అమీన్‌పూర్, జనవరి 27: డిప్రెషన్‌తో యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన అమీన్‌పూర్ జరిగింది. మున్సిపాలిటీలోని బందంక